నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ - మహబూబ్ నగర్

ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా అందరూ పాటించాలి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పెండింగ్ చాలాన్లు వసూలు చేసే సెంటర్ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనలను నమ్ముకొని ఇంటిదగ్గర ఒక కుటుంబం ఎదురుచూస్తున్న విషయాన్ని అందరూ గుర్తించుకోవాలి అని ఆయన తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించరాదని ఆయన సూచించారు. చట్టం ముందు అందరూ సమానమే అని ఆయన తెలిపారు. అదే కోవలో గతంలో ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చలాన్ల రూపంలో వేసిన ఫైన్ ను వీలైనంత త్వరగా డిస్కౌంట్ ద్వారా చెల్లింపులు చేయాలని ప్రజలను ఆయన కోరారు. ప్రజలకు పెను భారం అయిన ట్రాఫిక్ చలాన్లను భారీ ఎత్తున తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలి అని సూచించారు. పెండింగ్ చలాన్ల పై 50 నుంచి 80 శాతం మేర తగ్గింపు ప్రభుత్వం ప్రకటించింది, కాబట్టి ఈ అవకాశాన్ని ప్రజలు వీలైనంత త్వరగా వినియోగించుకోవాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, ఇతర సిబ్బంది, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్, పోలీసు తదితర శాఖల అధికారులు ఉదయం నుంచి ఎమ్మెల్యే కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ కోసం ప్రభుత్వం పనిచేస్తుంది అని, ఫ్రెండ్లీ ప్రభుత్వం మాది అని ఆయన చెప్పారు. అధికారులు కూడా ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండి వారికి ఉండే సమస్యలు పరిష్కారం కోసం పనిచేయాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల చెంతకు చేరవేసి వారికి మేలు జరిగేలా చూడాలని, ప్రజా సంక్షేమం కోసం మీరు ప్రధాన భూమిక పోషించాలని ఆయన అధికారులను కోరారు.

గొప్ప విజయం సాధించి జిల్లా కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలి

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గొప్ప విజయం సాధించి మహబూబ్ నగర్ కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్ లో 67 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి హాన్డ్ బాల్ చాంపియన్షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమలో పాల్గొని క్రీడలను ప్రారంభించి ప్రసంగించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సర్వసాధారణం అని, అయినా మంచి లక్ష్యం నిర్దేశించుకొని మంచి ప్రణాళిక , ఉన్నతమైన శిక్షణ ఇచ్చే టీచర్ల పర్యవేక్షణ లో మీరందరూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆయన క్రీడా కారులను కోరారు. ఈ నూతన సంవత్సరం మంచి లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు పోవాలి అని ఆయన తెలిపారు. క్రీడలకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎ రవీందర్ , 22 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రష్మిత ప్రశాంత్, శ్రీ సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి యు శాంత , మహ్మద్ అబ్దుల్ రెహమాన్ టి సురేష్ కుమార్, జగన్ మోహన్ గౌడ్, నిరంజన్, రాజేందర్ రెడ్డి, 67 వ రాష్ట్ర స్థాయి హాన్డ్ బాల్ బాయిస్ అండ్ గర్ల్స్ చాంపియన్షిప్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బాలలకు దుస్తుల పంపిణీ

నవ తెలంగాణ - కందనూలు

జ్ఞాన వికాస భారతీ సేవా విభాగం ఆధ్వర్యంలో ప్రమీలమ్మ మనవడు సాయి ధ్రువ జన్మదిన సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయంలోని బాల కళ్యాణ ఆశ్రమంలో ఉండే బాలలకు చలి దుస్తులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన వికాస భారతివ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మచారి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన వేముల సురేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజంలో దాతృత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. ఎంత సంపాదించినా దాంట్లో కొంత సమాజానికి ఇవ్వాలని గుణం కలిగిన వాళ్ళే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఆశ్రమంలో ఉంటున్నటువంటి విద్యార్థులు కూడా ఉన్నత స్థానానికి ఎదిగి వారు కూడా సమాజానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు జయం బ్రహ్మచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానవికాస భారతీ ఉపాధ్యక్షులు సోమ ప్రగతి ప్రధాన కార్యదర్శి సుధారాణి నరేందర్ అచ్యూరా రాధిక సాయిలక్ష్మి శిరీష ఇందుమతి, ఇతర సభ్యులు పాల్గొని ప్రమెలమ్మ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు వందన సమర్పణ ప్రధాన కార్యదర్శి సుధారాణి తెలిపారు.



నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి

• నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిధిలోని బాడిగదిన్నె ఘటన

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని బాడిగదిన్నె గ్రామానికి చెందిన బైరపోగు కురుమయ్య కుమారుడు శివ (24) ఆదివారం రాత్రి నాగర్ కర్నూల్ కు బయలుదేరా డు. అయితే పెద్ద ముద్దునూరు దగ్గర ఎదురుగా వస్తున్న కారు బైక్ ను ఢీకొనడంతో కింద పడి తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



రైతన్నకు భరోసేదీ ..

• పంట సహాయానికి గ్రహణం
• రబీ సాగు మొదలైనా వైనం
• కొత్త ప్రభుత్వ విడదుల చేయని రైతు బందు
• ఇప్పుడప్పుడంటూ కాలయాపన
• ఆందోళనలో అన్నదాతలు





పంట సహాయానికి గ్రహణం పట్టింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంపై పెట్టుకున్న ఆశలు నీరుగారి పోతున్నాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతు బరోసా ఉన్నప్పటికీ అమలు చేయడంలో పూర్తిగా విఫలం అవుతున్నారు. ముఖ్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమకూర్చిన డబ్బులు ఇవ్వడానికే ఇన్ని రోజుల సమయం పడితే ఇక మిగితా హామీల సంగతేంటనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతు బరోసా నిధులు విడుదల చేయాలని పలు పార్టీలు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రైతన్నకు కష్టాలు తప్పడం లేవు. ఒక వైపు నీళ్ల లేక రబీ సాగు ముందుకు కదలడం లేదు. మరోవైపు పంటసహాయం కింద ఇచ్చే రైతు బరోసా డబ్బులు నేటికి విడదల చేయలేదు. గత పాలకులు ఎన్నికలకు ముందు డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తామని అంటే కాంగ్రెస్ నాయకులు అడ్డు చెప్పారు. కోడ్ ఆప్ కండక్ట్‌కు వ్యతిరేకంగా డబ్బులు ఎలా ఖాతాల్లో వేస్తారని ప్రశ్నించారు. గత పాలకులు జమ చేసిన నిధులను రైతుల ఖాతాలో వేయకుండా నిలిపేశారు. బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారం చేపట్టి 20 రోజులు దాటింది ఆరు గ్యారెంటీల పై య దరఖాస్తులు తీసుకుంటూ... కాలయాపన చేస్తున్నారు తప్ప గత ప్రభుత్వము సమకూర్చిన పంట డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పడం లేదు. ఆరుగ్యారంటీలలో ఒకటయిన రైతుబరోసాకు నిధులు ఉన్నాయి. గతం మాదిరిగానే ఈ ఒక్కసారి ఇస్తామని చెప్పారు. మరెందుకు నాన్చుతున్నారో చెప్పాల్సి ఉంది.

మొదటి సారి అధికారం చేపట్టిన తర్వాత ఈనెల 13 రోజు ఒక ఎకరం ఉన్నవారికి మాత్రం బరోసా కింద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. నాగర్‌కర్నూల్‌లో 59 వేల మంది రైతులకు 12.45 కోట్లు, మహబూబ్‌నగర్‌లో 55 వేల మంది రైతులకు 11.38 కోట్లు, గద్వాలలో 20 వేల మంది రైతులకు 4.59 కోట్లు వనపర్తిలో 41 వేల మంది రైతులకు 7.97 కోట్లు నారాయణపేటలో 31 వేల మంది రైతులకు 6.98 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారు. ఎకరం లోపు ఉన్నవారికి జమ చేసి మిగితా వారిని మరిచిపోయారు. ఇంకా ఉమ్మడి జిల్లాలో కోటి మందికి పైగా 16 వేల కోట్లు విడదల చేయాల్సి ఉంది. కొత్త ప్రభుత్వం పై పెట్టుకున్న ఆశలు నీరు గారిపోయే విదంగా పాలకులు వ్యవహరిస్తున్నారని రైతులు, రైతు సంఘాల నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

రైతుల ఖాతాలో నిధులు విడుదల చేయాలి

యాసంగి సాగు మొదలైనా నెల రోజులు దాటింది.ఇంకా రైతు బరోసా ఇవ్వలేదు. దీంతో యాసంగి పంటసాగు ఖర్చులు రైతులకు భారంగా మారింది.వడ్డీ వ్యాపారస్తుల దగ్గర మిత్తికి తీసుకునే స్థితి నెలకొంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుబరోసా నిధులు జమ చేయాలని కోరుతున్నాం. లేనిచో రైతుల ఆగ్రహానికి గుకికాక తప్పదు.

సి. బాల్‌రెడ్డి
రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

గురుకులాల్లో చదువులు అస్తవ్యస్తం

• విద్యార్థి చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్
• పిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న గురుకుల విద్యాసంస్థలు విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్నాయి. గురుకులాలపై పై అధికారుల పర్యవేక్షణ సొసైటీలలో సమన్వయ లోపం చదువులు చదివే విద్యార్థుల పరిస్థితులు అస్తవ్యవస్థంగా మారుతున్నాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ కళాశాల గురుకులాల్లో రాం రెడ్డి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనలకు గురిచేసింది. మద్దూర్ మండలం భూనేడు గ్రామానికి చెందిన రామ్ రెడ్డి (17) ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల సమ యంలో మైనార్టీ గురుకుల కళాశాల ఆంతస్తుల్లో ఆత్మ హత్య చేసుకున్న సంఘటన జరిగింది. అక్కడ ఉన్న సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించిన ప్రయోజనం లేకుండా పోయింది. ఆ గ్రామానికి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు.సంఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పీ మహేష్ గౌడ్ సిఐ ఇతర పోలీసు అధికారులు కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు.







విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన

విద్యార్థి ఆత్మహత్యకు తగిన కారణాలు వెల్లడించాలని ప్రిన్సిపల్ ఏ కారణమంటూ ఆరోపించారు. ఆత్మహత్యకు తగిన కారణాలు తెలుసుకొని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని గురుకుల విద్యా వ్యవస్థ పై పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ సమీపంలో గల మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న రామ్ రెడ్డి అనే విద్యార్థి ఆత్మహత్య. విద్యార్థి చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు,ఈశ్వర్. రాము.భాను.పాల్గొన్నారు.

కుల వృత్తుల వారిని ఆదుకునేదేవరు ?

• టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామానికి ఇద్దరిని ఎంపిక
• కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ పథకం ఉందా.

కులవృత్తుల వారిని ఏ ప్రభుత్వం ఆదుకోకపోవడంతో వారి జీవన స్థితిగతులు అధోగతిగా మారుతున్నాయి.



కొలిమి వద్ద మగ్గుతున్న వృత్తిదారులు

నవతెలంగాణ - బాలానగర్

కులవృత్తుల వారిని ఏ ప్రభుత్వం ఆదుకోకపోవడంతో వారి జీవన స్థితిగతులు అధోగతిగా మారుతున్నాయి టిఆర్ఎస్ ప్రభుత్వం లో కులవృత్తులను ఆదుకుంటామని చెప్పి ఒక్కొక్క వృత్తిదారునికి లక్ష రూపాయల చొప్పున నిధులు ప్రకటించింది. ఒక్కొక్క గ్రామంలో 30 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం ఒకరి ఇద్దరికే నిధులు మంజూరు అయ్యాయి మిగతా వృత్తిదారులు కులవృత్తుల లక్ష రూపాయల నిధుల కోసం ఎదురుచూస్తూ కాలం గడిపినారు ఇటీవల .కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోకి వచ్చినంక కులవృత్తిదారులను ఆదుకుంటారా అని ప్రశ్నార్థకంగా మిగిలింది.చాకలి. మంగలి .వడ్రంగి. వడ్డెర తదితర కులాల వారికి ఆదుకుంటామని ప్రభుత్వాలు ప్రకటించినప్పటికీ ఆ ప్రకటనలు నీరు కారిపోతున్నాయి ఇప్పటికైనా కులవృత్తులను ఆదుకునేది ఎవరని వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారు. నీ రెడిమేంట్ వస్తువులు రావడంతో కులవృత్తుల వారి వద్దకు ప్రజలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మృతి దారులు తెలిపారు.

వడ్రంగి వద్ద దూగోడ పడుతున్న వడ్రంగి.



నూతన సంవత్సర ప్రార్ధన గీతం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

(విశ్వకవి రవీంద్రుడి గీతం వెలుగులో)
ఎక్కడైతే మానవ మేధస్సు
నిర్భయంగా వికసించగలదో
ఎక్కడైతే విశ్వం సంకుచిత కృత్రిమ కుడ్యాలవల్ల
ఛిన్నాభిన్నం కాకుండా మనగలదో
ఎక్కడైతే సత్యసంధతాగానం
మానవగళం మధురంగా పాడగలదో
గతం ఒక పీడకల - భవిష్యత్తొక సుందర స్వప్న సౌధం
వికసిత మనసులు దీప్తి ప్రసరించే దివ్యభారతం
జనాల హృదిలో విరిసే నవనందనం
శుభాల ఆగమనంలో శోభాయమాన
అద్భుత జీవనం
ప్రజాజీవనాడి రాజకీయం -
తేజోవంతమైన శుభతరుణం
సమాజ పురోగమనమే రాజ్యాధికార
సమున్నత సిద్ధాంతం
కక్ష్యలు కార్పణ్యాల అడ్డుగోడల్ని కూల్చే
శుభోదయం
స్వేచ్ఛా మంత్రం పఠించే సర్వోన్నత వ్యవస్థల అవతరణం
ప్రజాభీష్టాన్ని జపించే పాలనాయంత్రాంగం
మత విద్వేషాల్ని పాతరేసే త్రివేణి సంగమం
వర్గవైషమ్యాల్ని హరించే అమృత కలశం
వ్యక్తిత్వ హననం పక్షపాత పాపాల బుద్ధిమాంద్యం
నిత్యకృత్యమై నినదించే మాధ్యమాల వికృతం
స్వార్థం కబంధ హస్తాల్లో వికటాట్ట హాసం
స్వోత్కర్ష - పరనింద - మలినమైన చట్టసభల ప్రాభవం
ఉద్వేగాల తాండవంలో మనోక్లేశం పాలైన
ప్రజాభ్యుదయం
అవస్థలపాలై అరణ్యరోదనలైన న్యాయవ్యవస్థ పీఠం
కోట్ల వ్యాజ్యాలు కొన ఊపిరితో
కాలయాపనలో కొట్టుమిట్టాడే నిష్ఠుర సత్యాలు
భవిత కరువై బ్రతుకు బరువై
నిర్వీర్యమైన యువత నిర్వేదం
బలిపీఠంపై దీనంగా ఆక్రోశించే నిరుపేద జీవన సమరం
మణిపూర్‌లో ఆరనిమంటలు
అబలలపై కిరాతకుల పైశాచిక దౌష్ట్యం
ప్రజాప్రభుత్వ అధికార సింహాసనాలు
ప్రహసనం పాలైన పార్లమెంటు దీనావస్థ
పౌర సమాజ పరిధి నియంత్రించని అరాచకాలు
నాలుగు పాదాల దర్మపాలనే నెలవైన భారతీయం
రామరాజ్య స్థాపనే పరమోన్నత తారకమంత్రం
భారతరాజ్యాంగ రక్షణ కవచమే -
సార్వజనీన సంక్షేమపథం.

కే.లక్ష్మణ్ గౌడ్ లుంబిని
మహబూబ్ నగర్
9704930509

సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఊట్కూర్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గిరిజ సంక్షేమ శాఖ మంత్రి, మలుగు నియోజవర్గ శాసన సభ్యురాలు సీతక్కను మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర నియోజ కవర్గ శాసనసభ్యులు జీ. మధుసూదన్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జాంద్ర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కోస్గి : 2024 నూతన సంవత్సర జాంద్ర సంఘం క్యాలెండర్ను సోమవారం నీలకంఠ స్వామి దేవాలయం ఆవరణలో సంగం ప్రతినిధుల సమక్షంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అందరూ సహక రించి తోడ్పాటు అందించాలని కోరారు. అంతకు ముం దు నీల కంఠునికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జంద్రా సంగం గౌరవ అధ్య క్షులు బుడ్డప్ప, అధ్యక్షులు బసన్న, ఉపాధ్యక్షులు బుగ్గప్ప, కోశాధికారి సత్యకు మార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, యువజన సంగం అధ్యక్షులు భారత్, ఉపా ధ్యక్షులు శంకర్, కోశాధికారి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి బాలేష్, సలహాదారులు రాంబాబు, బాలేష్,గ్రూప్ లీడర్స్, తదితరులు ఉన్నారు.



అభివృద్ధిలో కేంద్రప్రభుత్వం విఫలం

– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

మదనాపురం : అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి ఎండీ జబ్బార్ ఆరోపించారు. మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో సోమవారం ఆ పార్టీ నాయకులు వాకిట లక్ష్మన్న అధ్వర్యంలో జరిగిన శాఖ సమావేశానికి జబ్బార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ కుయుక్తులకు అందించి దేశ వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోడీ భ్రష్టు పట్టించారన్నారు. ధరలను పెంచి నిరుపేదలకు భారం మోపారని, శాంతి యుతంగా ఉన్నా ప్రజాస్వామ్య దేశాన్ని అల్లర్లకు దారి తీసేలా ఆయా రాష్ట్రాల ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారన్నారు. రైతాంగం,కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తూ పాలనను దుర్వినియోగం చేస్తున్న బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం అనేది ప్రజల మార్పు జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి, అందరికీ సమన్యాయ పాలన అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం) నాయకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సభ్యత్వాలను కొనసాగించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకట్రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, నాయకులు కోటకొండ వెంకటేష్, విష్ణు, వార్డ్ సభ్యులు కోటకొండ చెన్నయ్య, చిరంజీవి, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లెపల్లికి ఎమ్మెల్యే రాక

ఊట్కూర్ : మండలంలోని మల్లెపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభి ంచ నున్నట్లు స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ, కాంగ్రెస్ నాయకులు కథలప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



గట్టు : మండలంలోని బల్గేర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఊర చావిడీ , వాల్మీకి గుడి నిర్మాణానికి జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు హను మంతు నాయుడు, ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మొగిలి తిమ్మప్ప, సామేలు, ఉపసర్పంచ్ మొగిలి హనుమంతు, మొగిలి బసప్ప, బో రెడ్డి, దుబ్బరామయ్య గాళ్ళ బజారి, మేకల తిమ్మప్ప, కురువ రామన్న, కళారి బత్తలయ్య గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ‘ భీమాకోరేగావ్' విజయ్ దివాస్



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో ఆల్ ఇండి యా అంబేద్కర్ యు వజన సంఘం ఆధ్వ ర్యంలో భీమా కోరేగావ్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా దళిత బహుజనులు అణిచివేయబడి తరతరాలుగా బానిసత్వంలో మగ్గుతున్న దళిత మహార్ యోధులు మహారాష్ట్రలోని పూణే ప్రాంతంలో భీమా కొరెగావ్ నది ఒడ్డున సమానత్వం కై ఆత్మగౌరవ పోరాటంలో పీష్వా బాజీరావు 28 పిశ్వా బ్రాహ్మణ వ్యవస్థను అంతమొందించి విజయం సాధించి మన మూల నివాసులు రాజ్యాధికారం రోజు ని ఘనంగా జరుపుకోవడం మూలవాసులను గుర్తు చేసుకోవడం సంతోషకరమనీ అన్నారు. జనవరి 1, 1818 సంవత్సరంలో మహర్ బెటాలియన్ ఆ బాజీరావ్ పిశ్వ బ్రాహ్మణ వ్యవస్థను అంతమొందించి రాజ్యాధికారం ఇచ్చిన రోజు అని, తల్లుల, చెల్లెళ్ల మాన ప్రాణాలను కాపాడడం కోసం ఒక్కోక్కరూ 50 మందికి పైగా లెక్కేసుకొని చంపి బీమా నదినీ ఎర్రటి రక్తం పారించి విజయం సాధించిన విజయ దినోత్సవం అని చెప్పారు. 1919 నుంచి 1956 వరకు ప్రతి సంవత్సరం జనవరి 1న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ , ఇంగ్లాండ్ నుంచి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం భీమాకోరెగవ్‌కు వచ్చి అక్కడ పుష్ప గుచ్చం పెట్టిరన్నారు. మొత్తం భారతదేశ వ్యవస్థలో పీడిత కులాలకు గౌరవాన్ని ఇచ్చి అమరవీరుల ఏకైక స్తూపమని అన్నారు. మన పూర్వీకుల చరిత్రలు చదివి చైతన్యం కావాలని అన్నారు. బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు బల్గేరరాజు సల్కపురం సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు నాయకులు ఎంజీ నరసింహులు, భండారి సునంద్, బొగ్గుల చేనయ్య, సాకే చంద్రాయుడు, జయ నరసింహులు, శివరాజు యేసు రాజు, మేకల చంద్రా యుడు, సంగటి మారెప్ప, శరణప్ప, లోకేష్, తిమ్మప్ప, దానియేలు, నర్సింహులు, బొగ్గుల నర్సింహులు, జి, వీరేష్, చాపల రాముడు, మాల భీమేష్,జై భీమ్ యూత్ నాయకులు యువరాజు, విజయ్, గురుమన్నాయ్ రాజు, శాంసన్, బల్గేర ఫ్రాన్సిస్, సురేష్, ముక్కరయ్యా, యువ నాయకులు మోజేష్, మధు, మాచర్ల ,బల్గేరియా యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ పై నుంచి పడి.. వ్యక్తి మృతి



మదనాపురం : మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామానికి చెందిన ముచ్చర్ల నాగన్న తండ్రి ముచ్చర్ల గట్టన్న 43 సంవత్సరాల వ్యక్తి ఆదివారం రాత్రి బైక్ పై నుంచి ప్రమాద వశాత్తు కింద పడటంతో మృతి చెందాడు. ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం రాత్రి 8గంటల సమయంలో ఇంట్లో నుంచి నాగన్న బయటకు వెళ్లి వస్తానని ఆయన భార్యకు చెప్పి వెళ్లాడని పేర్కొన్నారు. అమ్మాపూర్ వైపు వెళ్ళే దారిలో బైక్ నడుపుతున్న నాగన్న కిందపడటంతో తలకు గాయమైందన్నారు. చికిత్స కోసం స్థానికులు ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నాగన్న బైక్ పై నుంచి కింద పడ్డ చోటకు కొంత దూరంలో కొన్నూర్ గ్రామానికి చెందిన గుద్దెల కురుమన్న తండ్రి బాలయ్య కూడా మోటార్ సైకిల్‌పై నుంచి కిందపడ్డాడన్నారు.గతంలో ముచ్చర్ల నాగన్నకు గుద్దెల కురుమన్నకు గొడవలు జరిగాయని తన భర్త మరణములో అనుమానమున్నదని భావించిన మృతుడి భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి వెల్లడించారు. నాగన్నకు భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

- అదనపు ఎస్పీ నాగేంద్రుడు



నారాయణపేటటౌన్ : ప్రతిరోజు సవాళ్లతో కూడుకున్న పోలీసు వృత్తికి ఏరోజుకారోజు కొత్తదనం ఉంటుందని, ప్రజల రక్షణ, శాంతిభద్రత పరిరక్షణకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కేక్‌కట్ చేసి పోలీస్ సిబ్బంది, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఏడాది కాలంలో జయా పజయాలను బేరీజు వేసుకుని మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ప్రణా ళికలు రూపొందించుకుందామని అన్నారు. ఇదివరకన్నా మెరుగైన ఫలితాలు రాబట్టు కునే ందుకు, వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, ఆచరణలో పెట్టడానికి ఇలాంటి సందర్భాలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసు శాఖ పట్ల స్నేహపూర్వకంగా ఉండడం సంతోషమని, ఈ బంధాన్ని పటిష్ట పరచడంలో మనం నిరంతరం కృషి చేద్దామని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గతేడాది సాధించిన ఉత్తమ ఫలితాలకు సిబ్బంది చేసిన కృషి అద్వితీయమని, లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళదామని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. పోలీసు సిబ్బంది, కుటుం బాలు, జిల్లా ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకా ంక్షించారు. జిల్లా ప్రజలతో పాటు ప్రజాప్రతినిదులకు, పాత్రికేయులకు పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేసే అన్నిశాఖల అధికారులు, సిబ్బందికి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్ బాబు, ఆర్ఎస్ఐ లు శివశంకర్, లలిత, అర్మడు రిజర్వు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో నూతన సంవత్సరం 2024 కార్యక్రమాల్లో భాగంగా గత నాలుగు రోజులుగా వింటర్ ఫెస్ట్ వేడుకలో భాగంగా కార్టన్ రైజర్స్ , ఇంగ్లీష్ నైట్, ఫన్ గేమ్స్, మ్యాజిక్ షో, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చివరగా డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ ను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా. 31-12-23 పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ విద్యార్థులు వినోదాత్మకమైన డ్యాన్సులు, స్కిట్ లతో పాటు చక్కని పాటలతో అలరించారు. 12 గంటల సమయం కాగానే బాణాసంచా కాల్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఫైర్ క్యాంప్ చుట్టూ డ్యాన్సులు వేస్తూ విద్యార్థి, విద్యార్థినులు అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పీ. నాగలక్ష్మి డైరెక్టర్ కెయస్ వీ. రవి ప్రకాశ్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పేరెంట్స్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.





ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలు, గ్రామాలలో సోమ వారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణం లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల సం దడి నెల కొంది. ప్రజల రద్దీ దృశ్య సాయిబాబా మండల కార్యదర్శి ప్రభాకర్ రావు తగు ఏర్పాట్లు చేశారు. పట్టణాలలో గ్రామాలలో చర్చీలలో క్రైస్తవ సోదరులు నూతన సంవత్సర వేడుకలను కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా చర్చీల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : 2024 నూతన సంవత్సరం దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ప్రజల సమస్యలు తీర్చే ప్రభుత్వంగా పనిచేస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషంగా ఉండాలని, దేవుని సన్నిధిలో హిందూవులు, ముస్లింలు, క్రిస్టియన్లు మందిరాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదుర్కొన కుండా శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీస్ శాఖ ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.

నేటినుంచి అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్‌లో రామాలయం నుంచి గ్రామ పురవీధుల్లో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి పంపిన అక్షింతలను శోభా యాత్ర నిర్వహించారు. ఈ అక్షింతలను మంగళవారం నుంచి 15 తేదీ వరకు గడప గడపకు పంపిణీ చేస్తామని పడమటి ఆంజనేయస్వామి భజన మండలి అధ్యక్షుడు డి.కృష్ణయ్య, కార్యదర్శి సుధాక ర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామ జన్మభూమిలో శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బిజ్వార్ రామా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం గ్రామ భక్తులు అధ్వ ర్యంలో దీపోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. 22న సూర్యా స్తమయం తర్వాత ప్రతి ఒక్కరూ వారివారి ఇంటిముందు దేవతలను ప్రస న్నం చేసుకోవడం కోసం 5 దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు హెచ్. నర్సింహా, మహేష్ గౌడ్, వెంకప్ప గౌడ్, నర్సింహారెడ్డి, అశోక్, వెంకటప్ప, శివారెడ్డి, దత్తప్ప, రమేష్, తిమ్మప్ప, శ్రీని వాస్, ఆంజనే యులు,బోయరవి, హన్మంతు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం పడిగాపులు



ఉండవల్లి : రెండు రోజుల పాటు సెలవులు, దీనికితోడు కొత్త సంవత్సరం వేడుకలు.. ఫ్రీ బస్సు కలిసి రావడంతో మహిళలు పెద్ద ఎత్తున సోమవారం దక్షిణ కాశీ అయినా అల్లంపూర్ ఆన్లైన్ దర్శనం కోసం పెబ్బేరు, వనపర్తి , గద్వాల తదితర దూర ప్రాంతాల నుంచి మహిళలు దర్శనం కోసం వచ్చారు. అలంపూర్‌లో జోగులాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి దర్శనం అనంతరం అల్లంపూర్ చౌరస్తాలో పెద్దసంఖ్యలో మహిళలు బస్సుల కోసం పడిగాపులు కాశారు. ప్రభుత్వం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు. ప్రయాణికురాలు పద్మవతమ్మ మాట్లాడుతూ పెబ్బేరు నుంచి మేము జోగులమ్మ అమ్మవారిని దర్శనం కోసం వచ్చినట్లు తెలిపారు. బస్సులు లేక మధ్యాహ్నం నుంచి వరకు నిరక్షిస్తున్నామని, ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

చెరుకు రైతులను ఆదుకోవాలి

- చెరుకు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న



ఆత్మకూరు : చెరుకు రైతులను ఆదుకోవాలని చెరుకు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న కోరారు. సోమవారం అమరచింత శివారులో ప్రమాదవశాత్తు రైతులు నారాయణరెడ్డి ,చంద్రన్న, గొల్ల బాబు, చెందిన చెరుకు పంట ప్రమాదవశాత్తు కాలిపోయిన చెరుకు తోటలను సందర్శించారు. కృష్ణవేణి పరిశ్రమ అధికారులు వెంటనే స్పందించి లేబర్ బంతలు ఏర్పాటు చేసి యాజమాన్యం నిర్ణయం చేసిన టన్ను చెరుకు కొయ్యటానికి రూ.560లకు కోయించి రైతులను ఆదుకోవాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న, తిరుపతయ్య ,స్వామి, రైతులు నారాయణ, చంద్రన్న, గొల్ల బాబు, కృష్ణవేణి ఏవో , ఆశీఫ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో టీ స్టాల్ దగ్ధం

- లక్ష రూపాయల ఆస్తీనష్టం..
- సూర్యచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



మరికల్ : మరికల్ మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు పక్కన 449 భూ బాధితురాలు బసాయపల్లి వెంకటమ్మకు సంబంధించిన టీ స్టాల్ ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. డబ్బాలోని ఫ్రిడ్జ్, తదితర సామాగ్రీ దగ్ధమై దాదాపు లక్ష రూపాయలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది. సోమవారం ఈ విషయం తెలుసుకున్న మరికల్ పట్టణానికి చెందిన సూర్యచంద్ర పౌండేషన్ చైర్మన్ సంగిరెడ్డి సూర్యమోహన్‌రెడ్డి బాధిత మహిళలకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సూర్య మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యచంద్ర పౌండేషన్ చైర్మన్ సూర్య మోహన్ రెడ్డి, సూర్యచంద్ర ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు జే మల్లేష్ పి నరసింహ, పీ. రాఘవేందర్, సత్యన్న, వార్డ్ మెంబర్ కె నాగరాజు, జీ. మల్లేష్, రామకృష్ణారెడ్డి, శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, , నాగరాజు, అడిగోని శేఖర్, రాము, భూ సంరక్షణ కమిటీ సభ్యులు బీ. మల్లేష్, రాజమల్లప్ప, సుదర్శన్ అజ్జకొల్లి సాయప్ప, జోగు ఎల్లప్ప, హనుమంత్ రెడ్డి, పెద్ద లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో ‘ మహాపూజ ’

ఊట్కూర్ : మక్తల్ పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవా లయంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వామీ మహాపూజ కార్యక్ర మంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వివిధ గ్రా మాల నాయకులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

ఆత్మకూరు : మండలకేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప భక్తులు అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామినీ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామాలలోని అయ్యప్ప స్వాములు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలలను సాకారం చేసుకోవాలి : కలెక్టర్

- చిల్డ్రన్స్ హోమ్, గిరిజన సంక్షేమ పాఠశాలలో కొత్త సంవత్సర వేడుకలు





నవతెలంగాణ - వనపర్తి

విద్యార్థులు గొప్ప కలలు కనీ వాటిని సాకారం చేసుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సోమవారం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని చిల్డ్రన్స్ హెూమ్, గిరిజన సంక్షేమ పాఠశాలలో కొత్త సంవత్సరం వేడుకలను విద్యార్థులతో జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ జీవితంలో గొప్ప కలలు కనాలని, వాటిని సాకారం చేసుకొని తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాలని ప్రోత్సహించారు. విద్యార్థులు తమ తల్లితండ్రుల కలలను సాకారం చేయాలని, అందుకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - మదనాపురం

మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొలు, రామన్ పాడ్, కొన్నూర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లో సోమవారం ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాలకు, చర్చీలలో,మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా పాఠశాలల్లో చిన్నారులు ఉపాధ్యాయులతో కలిసి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఘనంగా బీమా కోరేగావ్ సౌర్య దివాస్ వేడుక

- మహర్ సైనికుల పోరాట ఫలితమే సౌర్య దివాస్
- పాతుకుల శ్రీశైలం, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలను అచ్చంపేట పట్టణంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం మాట్లాడుతూ వేల సంవత్సరాల బానిస సంకెళ్ల విముక్తికై పోరాటం జరిపిన మహర్ సైనికుల త్యాగాలను మననం చేసుకునేందుకే ఈ సౌర్య దివాస్ వేడుకలను ప్రతి సంవత్సరం జనవరి 1న నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిసమొల్ల ఆనంద్, కొంకి విజయ్, రవి, బండారి పర్వతాలు, కేశవ్, ప్రభాకర్, సైదమ్మ, లక్ష్మీ దేవమ్మ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి.

నవతెలంగాణ పెద్ద కొత్తపల్లి

అచ్చంపేట డిపో నుండి యాపట్ల, చంద్రబండ తండా ,మారేడుమాన్ దీన్నే గ్రామాల మీదుగా గతంలో తిరిగే ఆర్టీసీ బస్సును పునరుద్దించాలని అచ్చంపేట ఆర్టీసీ డిపో సీఐ ఉమాదేవికి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశాల మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. నల్లమల అడవి ప్రాంతంలో ఉండే మారుమూల గ్రామాలైన యాపట్ల, చంద్ర బండమండ తండా, మీదుగా గతంలో అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అచ్చంపేటలో బయలుదేరి ఈ గ్రామాల మీదుగా కొల్లాపూర్ కు వెళ్లేదని అట్టి బస్సును పునర్దించాలని మారేడుమాన్ దీన్నే గ్రామ మాజీ ఎంపిటిసి వెంకటస్వామి గౌడ్, శంకర్ నాయక్, కొత్తయాపట్ల సర్పంచ్ బొల్లె దేవేందర్, ఉప సర్పంచ్ మల్లయ్య వినతి పత్రంలో కోరినట్లు వారి తెలిపారు. ఆర్టీసీ బస్సు వైద్యానికి,చదువుకునే విద్యార్థులకు ఇతరత్రా ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారు తెలిపినట్టు తెలిపారు. ఆర్టీసీ డిపో సిఐ ఉమాదేవి సానుకూలంగా స్పందించారని అందుకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వీరితోపాటు చంద్రబండ తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు జరుపుల తారు నాయక్ ,మూడావత్ బాలు నాయక్, కేతావత్ వేణుగోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారెడ్డికి ఘన సన్మానం



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలో నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎల్లవేళలా తోడుంటూ, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేసి, కాంగ్రెస్ పార్టీ సోమవారం ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమానికి కొత్త యశోద ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను చేశారు.కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకారం చేసిన పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త చిన్న జంగిరెడ్డి ని హృదయపూర్వకంగా యువజన కాంగ్రెస్ తరపున సన్మానించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అడ్మిన్ వేల్చూరి రేణయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాత్లావత్ కృష్ణ, అచ్చంపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంతటి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతన్నల నిరీక్షణ

- తేమ శాతం పేరుతో అలసత్వం
- చిన్న రైతుల ఇక్కట్లు
- పలుకుబడి పైరవీలకా..?



'రైతు కష్టానికి రైతుకు విలువ ఉండదేమో..? మా నల్ల బట్టలు చూసి మొఖం చిట్లిస్తారు.. చెమట వాసనకు.. దూరం జరుగుతారు. ఆగాగు.. అంటూ దూరం జరుపుతారు. తెల్ల గుడ్డలు కనిపిస్తే మర్యాదగా చూస్తారు అంటూ రైతులు విచారం వ్యక్తం చేస్తున్న మాటల్లో నిజం ఉందనిపిస్తోంది. వరి కొనుగోలు కేంద్రంలో ' కనిపించిన కథనం నవతెలంగాణలో..



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని తుమ్మెన పేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సకాలంలో వడ్లను కొనుగోలు చేయక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చలికాలం కారణంగా వరి ధాన్యం తెచ్చి కొనుగోలు కేంద్రం వద్ద పెట్టామని తేమశాతం ఎక్కువ ఉన్నందున ఆరబెట్టడానికి రోజుల తరబడి ఎదురు చస్తున్నామని వాపోయారు. ధన్యవాదాలు కాపలా ఉంటూ చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వరి పండించడం ఒక ఎత్తైతే దానిని అమ్ముకోవడం మరో ఎత్తని ప్రతి ఏడాది తమకు ఇలాంటి అనుభవాలు ఎదురవుతూనే ఉంటాయని ఇది సహజమని అంటున్నారు. తేమశాతం పేరుతో రోజుల తరబడి వారి ధాన్యానికి కాపలా ఉండవలసి వస్తుందని వాపోయారు. వరి ధాన్యం తేమశాతం పేరుతో రైతులను సంబంధిత కొనుగోలు అధికారులు తమ సహనాన్ని పరీక్షిస్తుంటారని అధికారులు అలసత్వం వహిస్తున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు.

సన్న చిన్న కారు రైతులమైన మాకు వరి ధాన్యం అమ్మేందుకు మార్కెట్కు వచ్చిన ప్రతిసారి ఇలాంటి ఇక్కట్లు ఎదురవుతుంటాయని అన్ని భరిస్తూ ఎంతో ఓపికతో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని లేనిచో మరో రెండు రోజులు కొనుగోలు అధికారులు వేధించేందుకు పూనుకుంటారని ఆరోపిస్తున్నారు. కొద్దిపాటి ధాన్యాన్ని తీసుకువచ్చిన మా వంక కొనుగోలు అధికారులు చూడరని సంబంధిత అధికారులు కూడా మా చిన్న స్వర్ణకారు రైతులను పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మెన పరిసర గ్రామాలైన పోలేపల్లి, జినుకుంట, మంగళ కుంటపల్లి, గట్టు తుమ్మెన్, మహాదేవపూర్, చెన్నారం, కొండారెడ్డిపల్లి, కొత్తపల్లి, గోధల్ తదితర గ్రామాల నుండి రైతులు కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తెస్తుంటామని తెలిపారు. సాగునీటి వసతి ఉన్న ఈ ప్రాంతంలోనే రైతులు ప్రతి సీజన్లో వరి ధాన్యాన్ని అధికంగా పండిస్తామని తెలిపారు. ఇదే అదునుగా కొనుగోలు కేంద్రం సిబ్బంది చిన్న రైతుల పట్ల చిన్నచూపు చూస్తారని విచారం వ్యక్తం చేశారు.

పలుకుబడి కలిగిన పెద్ద రైతులు లేదా పైరవీలు చేసే రైతులకు కొనుగోలు కేంద్రం అధికారులు ఎందుకు ముందుగానే కొనుగోలు చేస్తారు అని ప్రశ్నిస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు సమయంలో ఎలాంటి నిబంధనలు కొందరు రైతుల విషయంలో ఎందుకు పాటించాలని వాపోయారు. కోడనాగుల జీసిసి కొనుగోలు కేంద్రం వారు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం పై సంబంధిత అధికారులు పరిశీలించి రైతులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వనపర్తిలో..



తిమ్మాజిపేటలో..



నవతెలంగాణ - వనపర్తి

సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోన భగత్ సింగ్ నగర్ సీపీఐ(ఎం) కార్యాలయం దగ్గర వనపర్తి ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చినట్లు ప్రజానాట్యమండలి వనపర్తి జిల్లా కమిటీ అధ్యక్షులు నందిమల్ల రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు రాజా రామ్ ప్రకాష్, ఎస్సీ మానిటరింగ్ సభ్యుడు గంధం నాగరాజు, టీచర్ బాలు మియా, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, నందిమల్ల నాగరాజు, ప్రజానాట్యమండలి డప్పు కళాకారుడు గాయకుడు మద్దిలేటి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంధం కళ్యాణ్ లు ప్రజలను ఆలోచింపజేసేలా పాటలు పాడుతూ ప్రజలను ఉత్తేజితులను చేశారు. అలాగే భగత్ సింగ్ నగర్ ఏరియా బాల బాలికలు పాల్గొని పాటలు పాడి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజానాట్యమండలి ప్రజల కలల కోసం పనిచేస్తూ ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తూ ఈ సమాజంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్ అంటే చికెన్, మటన్ తింటూ మందులు తాగుతూ పబ్బులలో గంతులు వేస్తూ ఆడటం కాదన్నారు. ప్రేమానురాగాలకు దూరమైపోకుండా కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాయకులకు, డప్పు కళాకారులు, చిన్నారులు వార్డు ప్రజలు అందరు కలసి 2023 గుడ్ బై 2024కు స్వాగతం తెలియజేశారు. భగత్ సింగ్ నగర్ ఏరియా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

తిమ్మాజిపే : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా దేవాలయాలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు పూజలు చేశారు. అలాగే మండలంలో పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను శనివారం అర్ధరాత్రి వరకు ప్రధాన వీధులలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. సోమవారం ఉదయం గ్రామాల్లో ఉన్న ఆలయాలు, చర్చిలకు ప్రజలు తరలి వెళ్లి పూజలు, ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో ఉన్న హెూలీషాలేం చర్చికి అధిక సంఖ్యలో ప్రజలు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సంగం పాస్టర్ నవీన్ కుమార్ భక్తులకు నూతన సంవత్సర ప్రత్యేక సందేశం అందించారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చంద్రబండ తాండా ఉప సర్పంచ్ రవి నాయక్ నాయనమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ మృతురాలు ఇంటికి వెళ్లి కుంటుబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీదర్ రావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలయ్య ,పెబ్బేటి చిన్న నరసింహ , గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్యేంద్రనాథ్ బోస్ జయంతి-ఇస్రో ప్రయోగం విజయం పట్ల హర్షం

నవ తెలంగాణ- కందనూలు

యావత్ ప్రపంచం నూతన సంవత్సర సంబరాల్లో మునిగి ఉన్న సందర్భంలో కూడా మన ఇస్రో శాస్త్రజ్ఞులు అనంత విశ్వ రహస్యాల చేధన లో ఎక్స్ పోశాట్ ఉపగ్రహపు విజయవంతపు ప్రయోగంతో ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసారని,మన మేధస్సు తో బ్లాక్ హెూల్స్ వేటలో ప్రపంచానికి సవాలు విసిరారని శ్రీ శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ, రచయిత,మోటివేషనల్ స్పీకర్ ఫిజిక్స్ అరుణ్ కుమార్ అన్నారు.పీఎస్ఎల్వీ-సి 58 రాకెట్ ప్రయోగం విజయవంతం అయినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఇంకా సోమవారం విశ్వ విఖ్యాత భారతీయ ఫిజిక్స్ శాస్త్రవేత్త పద్మ విభూషణ్ సత్యేంద్రనాథ్ బోస్ జయంతి సందర్భంగా అమలాపురం లోని అంధుల పాఠశాలకు చిరు విరాళం అందించారు. శాస్త్రవేత్తలు నోబెల్ లు గెలిచారని సోషల్ మీడియా లో సందేశం ఇచ్చారు.ఫిజిక్స్ అరుణ్, కార్తీక్ కొత్వాల్, స్వామి,శివ, శ్రీనివాస్,సంతోష్, రవికిరణ్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

ప్రభుత్వ స్థలాలకు దిక్కేది..?

- శాశ్వతంగా షాపులు కట్టిస్తామని చిరు వ్యాపారులను మోసం చేసిన మున్సిపల్ చైర్మన్
- మీరే డబ్బాలు వేసుకోవాలంటూ 8 నెలల తర్వాత బుకాయింపు
- ఆరు లక్షలు ఇచ్చామంటున్న వ్యాపారులు
- విచారించి వెల్లడిస్తున్నామన్న కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రం పట్టణం నడిబొడ్డున ఉన్న రాజీవ్ గాంధీ చౌరస్తాలో చిరు వ్యాపారస్తులు జీవన ఉపాధి కోసం వేసుకున్న డబ్బాలను తీసేయించి, శాశ్వతంగా షాపులు కట్టిస్తామన్న మున్సిపల్ చైర్మన్ 8 నెలల తర్వాత మీరే డబ్బాలు వేసుకోవాలంటూ చిరు వ్యాపారులను బెదిరిస్తూ బుకాయిస్తున్నాడని, ప్రభుత్వ స్థలాలకు దిక్కు లేకుండా పోతుందని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్‌లు సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాజీవ్ చౌరస్తాలోని మున్సిపల్ స్థలాన్ని చిరు వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారన్నారు. 9 నెల ల క్రితం చిరు వ్యాపారస్తుల డబ్బాలను మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అక్కడి నుంచి తొలగించి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఇది జరిగిన కొన్ని రోజుల తర్వాత చిరు వ్యాపారస్తులు అందరూ కలిసి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవును కలవగా ఆ చిరు వ్యాపారస్తుల నుండి మున్సిపాలిటీ తరపునుండి రసీదు ఇవ్వకుండా ఒక్కరొక్కరి దగ్గర 50 వేల రూపాయలు తీసుకున్నారని వ్యాపారులు తెలిపారన్నారు. చిరు వ్యాపారస్తులు ఎన్నిసార్లు కలిసిన అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేశాడన్నారు. ఇలా 8 నెలల నుండి చిరు వ్యాపారస్తులు చైర్మన్ను కలిసిన కాలయాపన చేశాడని వారు చెప్పారన్నారు. అందులో భాగంగా ఆదివారం చైర్మన్ గట్టు యాదవ్ చిర్ను వ్యాపారస్తులను పిలిచి మీ డబ్బాలను మీరే వేసుకోవాలని పురమాయించాడని తెలిసిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్స్ అందరూ కలిసి రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి చిరు వ్యాపారులను కలిసి విచారించామన్నారు. మున్సిపల్ చైర్మన్ చిరు వ్యాపారుల నుంచి 50 వేల రూపాయల చొప్పున దాదాపుగా ఆరు లక్షల రూపాయలు ముట్టాయని తెలిపా రన్నారు. ఒకవేళ చైర్మన్ డబ్బులు తీసుకుంటే అట్టి డబ్బులు మున్సిపల్ ఆఫీసులో జమ చేయాలని, వ్యాపారస్తులకు రసీదు ఇవ్వాలని, నీవు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులకు తెలుపకుండా ఒక కాంట్రాక్టర్ ద్వారా పని ప్రారంభించినట్లు తెలిసిందన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ ద్వారా చిరు వ్యాపారులకు అన్యాయం చేయొద్దని కోరుతున్నామన్నారు. మనం రాజుల కాలంలో లేమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని ఆయనకు గుర్తు చేశారు. డబ్బులు తీసుకుని వ్యక్తిగతంగా ఖర్చు పెట్టుకోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన వనపర్తి పట్టణ ప్రథమ పౌరుడు.. ఇలా చిరు వ్యాపారులను మోసం చేయడం తగదని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాల్లో జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టకుండా, మున్సిపాలిటీ నుండి శాశ్వత కాంప్లెక్స్ కట్టించి వారికి షాపులను కేటాయించాలని వనపర్తి పట్టణ కాంగ్రెస్ కమిటీ మున్సిపల్ కౌన్సిలర్స్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో చిరు వ్యాపారుల నుంచి వసూలు చేసిన డబ్బులను తిరిగి వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేదంట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బి.వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూది నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, జయసుధ మధు గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, అస్లాం, శశాంక్, లతీఫ్, కాజల్ ఆఫీస్ సమీర్ రవి సాగర్ బాలుటి తదితరులు పాల్గొన్నారు.


శేరిలింగంపల్లి : నూతన సంవత్సర సందర్భంగా శిల్పారామంలో సందర్శకుల సందడి

బీఆర్ఎస్ 21వ డివిజన్ అధ్యక్షుడిగా కడారి గణేష్

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ పార్టీ 21వ డివిజన్ అధ్యక్షుడిగా కడారి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్పొరేట ర్ ప్రేమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. డివిజన్ ఉపాధ్యక్షులుగా చిన్నం బాల నర్సింహా, నగేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రామనర్సయ్య, బీసీ కమిటీ అధ్యక్షుడిగా కృష్ణ, కమిటీ సభ్యులుగా రాజమౌళి, ప్రభాకర్, సాంబయ్య, బషీరు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సింగం బాల్జీ, సిద్ధులు యాదవ్, పౌలు, కృష్ణ, రమేష్, ఓబుల్ రెడ్డి, ప్రకాశ్, జక్కుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పదవీకాలం పొడగించాలి

- సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గౌండ్ల శ్రీనివాస్ గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచులు

నవతెలంగాణ-షాబాద్

జనవరి 31 వరకు సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తున్నందున సర్పంచ్‌ల పదవి కాలం ఎన్నికలు పూర్తి అయ్యేవరకూ పొడిగించాలని సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం షాబాద్ మండలంలో నిర్వహించిన సర్పంచ్‌ల సమావేశంలో ఆయన పాల్గొన్ని మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవికాలన్ని పొడిగించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, దర్శన్, జంగయ్య, వెంకటేష్, లింగం, నాయకులు రవీందర్, రాజేందర్‌రెడ్డి, పాండు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూర్ బాలాజీ ఆలయానికి పాదయాత్ర



నవతెలంగాణ-చేవెళ్ల

చిలుకూరు బాలాజీ దేవాలయంలోని స్వామిని దర్శించుకునేందుకు చేవెళ్ల మండలంలోని భక్తులు కాలినడకన సోమవారం పాదయాత్ర చేపట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన పలువురు పాదయాత్ర చేపట్టారు. గ్రామ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్ అధ్వర్యంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా శ్రీరామ ప్రాణ ప్రతిష్ట విజయవంతం కావాలని కోరుకుంటు పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు. గ్రామ రామ భక్తులు వడ్డే సాయి రామ్, బూర్ల కుమార్, టి.శిరీష, శశి కుమార్, మధు, సుధన్, ఉదయ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి : బండారి

నవతెలంగాణ-కాప్రా

జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ జర్న లిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. అందరం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలుగుతామని తెలిపారు. వార్తల సేకరణలో వాటిని ప్రచురించడం లో జర్నలిస్టుల కృషి మరువలేనిది కొనియాడారు. జనహితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి బెల్డి అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యవపురం రవి, పటేల్ నరసింహ, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.రోజారాణి, కిరణ్ కుమార్, డి.శ్రీనివాస్‌రావు, బి.శాంతి బాబు, మమత తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా చూడాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వినియోగదారుల హక్కులకు భంగం కలగకుం డా చూడాలని వినియోగదారుల హక్కుల సంస్థ ప్రతినిధులు కోరారు. సీఆర్‌వో సంస్థ తరుపున నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సోమవారం మొదలైన ఎగ్జిబిషన్‌ను సందర్శించడానికి, కొనుగోలు చేయడానికి వచ్చిన వినియోగదారులను గౌరవించా లని కోరుతూ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని సొసైటీ ఆఫీస్‌లో సెక్రెటరీ బి.హనుమంత్ రావును కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సీఆర్‌వో రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు సమయంలో అప్రమ త్తంగా ఉండాలన్నారు. ఎగ్జిబిషన్‌లో స్టాల్ నిర్వాహకు లు ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారం చేయడానికి వచ్చి వినియోగదారులు ఆకర్షితులు అయ్యేలా వ్యాపార ప్రదర్శనలు చేస్తారని, ఆఫర్ల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. వస్తువు ఏది కొన్నా బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షు లు జి.శివకు మార్, రవి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కవిలత, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల అధ్యక్షులు రమేష్ ఉన్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్ పేటలోని వీరభద్ర స్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధరించి దీక్ష తీసుకున్న స్వాములు సోమవారం ఇరుముడులు కట్టుకున్నారు. ప్రభాకర్ గురు స్వామి ఆధ్వర్యంలో 25 మంది అయ్యప్ప దీక్ష స్వాములకు సత్యం (గురు స్వామి) ఇరుముడులను కట్టగా శబరిమలకు బయలుదేరి వెళ్లారు. పద్మారావు (గురుస్వామి) ఆధ్వర్యంలో 9మంది స్వాములకు సత్యం స్వామి ఇరుముడి కట్టగా శబరిమలకు తరలి వెళ్లారు. శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులతో వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన మేయర్ కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటే ఉంటానని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట ర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, నాయకులు తదితరులున్నారు.

నూతన సంవత్సర సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, మేయర్ గద్వాల విజయలక్ష్మిలను తెలంగాణ భవన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సోమవారం కలిశారు. డివిజన్ నాయకులతో కలిసి శాలువా పూల బోకేతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


అమ్మపల్లి ఆలయంలో భక్తుల సందడి



- నూతన సంవత్సరం రోజున అమ్మపల్లిలో భక్తుల కిటకిట
- ఎత్తున తరలివచ్చిన భక్తులు

నవతెలంగాణ-శంషాబాద్

నూతన సంవత్సర పర్వదిన సందర్భంగా సోమవారం శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం జన సందోహంతో కిటకిటలాడింది. వేలాదిమంది ప్రజలు ఆలయ సందర్శన కోసం భక్తులు తరలివచ్చారు. ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున క్యూ లైన్‌లో ఉన్నారు. వాహనాల రద్దీతో అమ్మపల్లి ఆలయం వద్ద రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తుల సందడితో అమ్మపల్లి ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది.



స్వాభిమాన పోరాటాలకు స్ఫూర్తి 'భీమా కోరేగావ్'



నవతెలంగాణ-కొడంగల్

అభిమాన పోరాటాలకు భీమా కోరేగావ్ స్ఫూర్తి అని అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేధిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ దస్తప్ప అన్నారు. కొడంగల్ మున్సిపల్‌లోని గాంధీ నగర్ కాలనీ నుంచి పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు చేరుకుని డీజే పాటలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీష్వా బ్రాహ్మణులపై మహార్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమా కోరేగావ్ అన్నారు. 500 మంది మహర్ వీరులు 28 వేల మంది పీష్వా బ్రాహ్మణ సైన్యంతో మహారాష్ట్ర కోరే గావ్‌లోని భీమా నది వద్ద భీకర యుద్ధం చేసి 1818 జనవరి 1న విజయం సాధించారని గుర్తు చేశారు. అపార సైనిక బలగం ఉన్న పీష్వా రాజ్యంతో యుద్ధం చేయలేని బ్రిటిష్ వాళ్లు తమతో కలిసి పోరాడాలని మహర్‌లను కోరారన్నారు. అప్పటి మహార్ నాయకుడు సిద్‌నాక్ పీష్వా సైన్యాధికారి బాపు గోఖలే వద్దకు వెళ్లి పశువులకన్నా హీనంగా చూపబడుతున్న తమకు గౌరవంగా బతికే అవకాశం కల్పించాలని కోరారని వివరించారు. యుద్ధం చేసినా, చేయకపోయినా మీ బతుకులకు మేము ఇచ్చే స్థానం ఇంతేనని గోఖలే కరాఖండీగా చెప్పారన్నారు.

వేల సంవత్సరాల బానిస సంకెళ్లు తెంచు కోవాలని ప్రతిన బూనిన ఐదు వందల మంది మహర్ సైన్యం, రెండు వందల మంది బ్రిటిష్ సైన్యంతో కలిసి 200 కిలోమీటర్లు నడిచి భీమా నది ఒడ్డుకు చేరుకున్నారన్నారు. 20 వేల మంది పదాతిదళం, 8 వేల మంది అశ్విక దళంతో కనుచూపుమేరలో కని పిస్తున్న పీష్వా సైన్యాన్ని చూస్తే ఎవరికైనా వణుకు పుడుతుందన్నారు. కానీ బతికితే పోరాట వీరులుగా బతకాలనీ, లేదంటే హీనమైన బతుకులతో చావాలనీ నిర్ణయించుకున్న మహర్ సైన్యం పీష్వా సైన్యంతో యుద్ధానికి తలపడిందన్నారు. తిండి లేకుండా కాలినడకన వచ్చి కూడా మహర్ సైన్యం సింహాల్లాగా పీష్వా సైన్యాన్ని ఎదుర్కోవడాన్ని చూసిన బ్రిటిష్ లెఫ్టినెంట్ కల్నల్ ఆశ్చర్యపోయారని అన్నారు. భీకర పోరాటంలో భీమా నది ఎర్రబడిందన్నారు. పీష్వా సైన్యం వెనక్కి తగ్గిందన్నారు. అమరులైన 12 మంది మహార్ సైనికులకు బ్రిటిష్ వారు స్మారక స్థూపం కట్టించడమే కాకుండా మహర్ సైనికులతో మహర్ రెజిమెంట్ ఏర్పాటు చేశారన్నారు. 1927 జనవరి 1న ఈ స్మారక స్థూపాన్ని మొదటిసారి సందర్శించిన బాబాసాహెబ్ అంబేద్కర్ దీన్ని దళితుల ఆత్మగౌరవ చిహ్నంగా పేర్కొన్నారని అన్నారు. ఆనాటి నుంచి ప్రతి సంవత్సరం ఎందరో దళితులు జనవరి ఒకటిన దీని దర్శనానికి వెళ్లడం మొదలైందన్నారు. దళిత గౌరవం నిలిచి గెలిచిన రోజు అయినందున దేశవ్యాప్తంగా శౌర్య దివస్‌గా జరుపుకొంటున్నారన్నారు.

అత్యంత క్రూరమైన అంటరానితనం పీష్వా బ్రాహ్మణ రాజ్యమైన పుణె ప్రాంతంలో ఉండేదన్నారు. దళితుల నీడ కూడా అగ్రవర్ణాలపై పడకూడదనీ, దళితులు పొద్దున, సాయంత్రం అగ్రవర్ణాల వారి ఇండ్లకు గానీ వారి దగ్గరకు గానీ పోగూడదనీ, తమ నీడ తమ పైన పడే పట్టగలు మాత్రమే వెళ్లాలనే నిబంధన ఉండేదన్నారు. శివాజీ పాలనలో ఇలా ఉండేది కాదనీ, శివాజీ పాలనలో సైన్యంలో ఉన్న మహార్‌లను అనంతర పాలకులు తొలగించి మనుధర్మాన్ని పకడ్బందీగా అమలుపరిచారన్నారు. 200 సంవత్సరాల క్రితం జరిగిన భీమా కోరేగావ్ యుద్ధ గాయం ఇంకా మానడం లేదన్నారు. యుద్ధం జరిగి 200 సంవత్సరాలు జరిగిన సందర్భంగా జరుపుకున్న ఉత్సవాలపై అగ్రవర్ణాలవారు దాడి చేశారన్నారు. ఇప్పటికి దళితులూ, అగ్రవర్ణాల మధ్య తారతమ్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఓవైపు భేదభావం లేదంటూ దళిత వాడల్లో భోజనాలు చేస్తూనే, మరోపక్క కోరేగావ్ లాంటి ఘటనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. శౌర్య దివస్ స్ఫూర్తిగా బ్యాలట్ యుద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు ప్రత్యక్ష యుద్ధం చేసిన బహుజనులు నేడు ప్రజాస్వామ్య దేశంలో బహుజన రాజ్యం కోసం కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగాలని కోరారు. జ్యోతిరావు పూలే, పెరియార్, సాహూ మహారాజ్, నారాయణ గురు లాంటి మహానుభావుల మార్గంలో బహుజనుల్లో ఎదిగిన వాళ్లు విలువలతో కూడిన రాజకీయాల నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్షులు సాయికుమార్, యువజన సంఘాల నాయకులు దాము, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కృష్ణ, అంబేద్కర్ సంఘం బోంరాస్ పేట్ మండల అధ్యక్షులు దప్పు శ్రీనివాస్, దేవనూరు కృష్ణ, ప్రవీణ్, ఉడుమేశ్వరం వెంకట్, రావులపల్లి హనుమంతు, కుపగిరి సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





గండిపేటలో పింఛన్ల కోసం పడిగాపులు

- సమయానికి రాని పోస్ట్‌మ్యాన్
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు
- ప్రశ్నిస్తే బెదిరిస్తున్న అధికారి
- ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామంటూ బెదిరింపు
- కో ఆప్షన్ సభ్యులు ప్రశాంత్ యాదవ్ ఆరోపణ

నవతెలంగాణ-గండిపేట్



కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పింఛన్లు ఆలస్యం కావడంతో వృద్ధులు వికలాంగులు వితంతువులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. పింఛన్లు వచ్చిన సంబంధించిన అధికారులు సమయానికి ఇవ్వకపోవడం పట్ల వృద్ధులు పడిగాపులు కాస్తున్నారు. పింఛన్ల కోసం పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎదుట ఉదయం నుండి క్యూ కట్టారు. రెండు, మూడు రోజుల నుంచి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న సంబంధించిన అధికారులు రాకపోవడం పట్ల అధికారుల తీరు పట్ల మండిపడుతున్నారు. మంగళవారం గండిపేట్ మండలం నార్సింగ్ మున్సిపాలిటీ పాత గ్రామపంచాయతీ ఆవరణంలో పోస్ట్ ఆఫీస్‌ను ఏర్పాటు చేశారు. పోస్ట్‌మాన్ ప్రతినెల వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు అక్కడి నుండే పింఛను అందజేస్తారు. పింఛన్ల ఆలస్యం పట్ల వృద్ధులు పోస్ట్ ఆఫీసు ఎదుట ఎదురుచూస్తున్నారు. పోస్ట్‌మాన్ సమయానికి రాకపోవడంతో పాటు వస్తామంటూ కాలయాపన చేయడం పట్ల పింఛన్‌దారులు ఆందోళన చెందుతున్నారు . పోస్ట్ మాన్ రాకపోవడాన్ని స్థానిక కోఆప్షన్ సభ్యులు ప్రశాంతి యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రశాంత్ యాదవ్ సంబంధించిన అధికారి పోస్ట్‌మాన్‌కు ఫోన్‌లో సంప్రదించగా పింఛన్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సర్వీసులో ఉన్న పోస్ట్‌మాన్ విధులకు రాకుండా స్థానిక ప్రజాప్రతినిధి అని చూడకుండా బెదిరించినట్లు ఆరోపించారు. పింఛన్లను ఇవ్వాలని తమను అడిగితే 'మీ పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ కేసు నమోదు చేస్తాం' అని బెదిరిస్తున్నట్లు కోఆప్షన్ సభ్యులు ఆరోపించారు. పింఛన్‌దారులకు సమయానికి పింఛను ఇవ్వకపోవడంతో పాటు రెండు వేల పింఛను ప్రతి నెల అందజేసి చిల్లర రూ.16 తీసుకుంటుందని ఆరోపించారు. ఈ విషయం ఎస్టీని అని బెదిరించినట్లు ఆరోపించారు. పోస్ట్‌మాన్‌గా ఉంటూ పింఛన్‌దారులకు సమయానికి డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు ఎప్పుడు వస్తుందో పోతుందో గ్రామ ప్రజలకు తెలియ దన్నారు. సంబంధించిన అధికారులు గండిపేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోస్ట్‌మాన్‌పై పూర్తిస్థాయిల విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఎంగి అనిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణురెడ్డి, మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య, పవన్ వాల్మీకి, ఈదమయ్యా, బాలయ్య, రామచంద్రయ్య, రామస్వామి, చెన్నయ్య, నరసింహ, ఇసాక్ హర్ష పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ నివాళులర్పించారు.

నవతెలంగాణ-తలకొండపల్లి



శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సర్పంచ్ కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-తలకొండపల్లి

నూతన సంవత్సరం సందర్భంగా దేవుని పడకల్ గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సర్పంచ్ శ్రీశైలం కుటుంబసభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. కొత్త ప్రభుత్వంలో గ్రామం అభివృద్ధి చేందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచారి, పద్మనాభం, గ్రామస్తులు వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





క్షేమంగా వెళ్లి రావాలి

- స్వాములతో కార్పొరేట్ పద్మావతి పాపయ్య యాదవ్

నవతెలంగాణ-గండిపేట్

అయ్యప్ప స్వాములను సోమవారం బండ్లగూడ కార్పోరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వాములు శబరికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులు పవిత్రంతో ఉంటూ స్వామివారిని దర్శించుకోవడానికి చివరికి తరలి వెళ్ళినట్లు తెలిపారు.కార్యక్రమంలో స్వాములు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగ్ మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామం బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ల ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి నిర్వాహకులు అధ్యక్షులు రామేశ్వరం నరసింహ, ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణ, పాస్టర్లు, క్రైస్తవులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న స్వామిని దర్శించుకున్న సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి



నూతన సంవత్సరం సందర్భంగా కోమరవెల్లి మల్లన్న స్వామిని కొండ పోచమ్మ అమ్మవార్లను కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్‌కు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువనాయకుడు గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, గట్టిఇప్పలపల్లి సర్పంచ్ జోలం జయ్యమ్మ వెంకటయ్య, బత్తుల బాలకుమార్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నార్సింగి మేథడిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-గండిపేట్

పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ న్యూ ఇయర్ కు వెల్కమ్ పలుకుతూ యేసు నామస్మరణంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం నార్సింగిలోని మేథడిస్టు చర్చిలో కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు, కాంగ్రెస్ కాంటెస్ట్ కౌన్సిలర్స్ దుడ్డు దేవేందర్, దొడ్డు కిరణ్ కుమార, కాంగ్రెస్ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దుడ్డు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలంటూ ఏసుప్రభును ప్రార్థనలతో ఆటపాటలతో వేడుకున్నారు. న్యూ ఇయర్‌లో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంతో గడపాలని ఆకాంక్షించారు. ఖానాపూర్ వట్టి నాగులపల్లి కోకాపేట్ మంచిరేవుల మణికొండ బండ్లగూడ హిమాయత్‌సాగర్ కిస్మత్పూర్ హైదర్‌షాకోట్ తదితర గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకలను పురస్కరించుకొని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, నాయకులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ ప్రజలకు వారధి







- 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-గండిపేట్

నవతెలంగాణ ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికి తీయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం గండిపేట్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ, నవతెలంగాణ గచ్చిబౌలి పీసీ ఇన్‌చార్జి ప్రభాకర్ ఆధ్వర్యంలో నవ తెలంగాణ 2024 నూతన క్యాలెండర్ ఆఫీస్ క్యాలెండర్, 2024 నూతన డైరీని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక నిత్యం ప్రజలకు వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా చెబుతూ ఉండాలన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు చేరవేసి పరిష్కరించడంలో నవతెలంగాణ యాజమాన్యం విచ్చేస్తుందన్నారు. కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి పరిష్కార మార్గాలను చూపేందుకు పత్రికలు ఎంత దోహదం చేస్తాయన్నారు. నవతెలంగాణ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ రాబోయే రోజుల్లో అంచలంచలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అవినీతి అక్రమాలను, నిజాలను నిర్భయంగా చెప్పేందుకు పత్రిక యజమాన్యం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ నవ తెలంగాణ జర్నలిస్టు ప్రభాకర్, నాయకులు హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే కసిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-ఆమనగల్

నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, కడ్తాల్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్ తదితరులుతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పూల బోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు కేఎన్ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, సభ్యులు విజయ్ రాథోడ్ తదితరులు ఎమ్మెల్యే కసిరెడ్డికి పూల బోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం కన్వీనర్ ప్రముఖ న్యాయవాది యాదిలాల్ రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి సర్పంచ్ బాల్ రామ్, ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ ఆలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆమనగల్

నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గద్వాల అలంపూర్ జోగులాంబ దేవాలయంలో కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, కడ్తాల్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, ఉపసర్పంచ్ జగన్ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు వారు పేర్కొన్నారు.



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి స్వాగతం సుస్వాగతం

నవతెలంగాణ-పరిగి

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్‌రెడ్డి మంగళవారం పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి రానున్నారని కాంగ్రెస్ పార్టీ పరిగి మండల మహిళా అధ్యక్షురాలు కాసుల ప్రేమలత వెంకటేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నస్కల్ గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులందరూ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు రావాలని కోరారు.



ఉప్పలకు శుభాకాంక్షలు తెల్పిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కు బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ ను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రంగయ్య, యువ నాయకులు రవికుమార్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన ఆదర్శ్‌రెడ్డి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఆంగ్ల నూతన సంవత్సరం 2024 సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





క్రైస్తవ మహిళలకు చీరలు అందజేత

నార్సింగ్ కౌన్సిలర్ ఉషారాణి

నవతెలంగాణ-గండిపేట్

నూతన సంవత్సరం పురస్కరించుకొని నార్సింగ్ 17వ వార్డులోని చర్చిలో కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. మంగళవారం పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థనలు వేడుకల్లో నార్సింగి 17వ వార్డు కౌన్సిలర్ కే ఉషారాణి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ మహిళలకు చీరలు అందజేస్తూ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో పాస్టర్లు క్రైస్తవులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మైసిగండి అమ్మవారికి ఆయిళ్ళ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆమనగల్

నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ పద్మశ్రీ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులను పూలమాలలు శాలువాలతో సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయిళ్ళ లక్ష్మమ్మ, సురేష్ గౌడ్, సంధ్యారాణి, అను, అభి, ఫలనేష్ గౌడ్, సుగంధ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శబరికి బయలుదేరిన స్వాములు

నవతెలంగాణ-గండిపేట్

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ నుండి శబరికి స్వాములు బయలుదేరారు. సోమవారం కాంగ్రెస్ యువ నాయకులు కలర్ ప్రేమ్ కుమార్, ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో గంధం గూడ కు చెందిన దాదాపు 45 మంది స్వాములు శబరికి వెళ్లారు. శబరి యాత్రకు వెళ్లిన స్వాములందరూ క్షేమంగా వెళ్లి స్వామిని దర్శించుకుని తిరిగి క్షేమంగా రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ నిర్వాహకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.